నిజామాబాద్ | కామారెడ్డి వార్త



# గౌడ సంఘం భవనానికి రూ.50లక్షల మంజూరు

**ఆర్మూర్ ప్రతినిధి, ప్రభాతవార్త**

నందిపేట్ పట్టణంలో గౌడ సంఘం భవననిర్మాణానికి 50లక్షల రూపాయలను మంజూరు చేయనున్నట్లు పీయూసీ ఛైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి వెల్లడించారు. నందిపేట్ మండలానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెం12, మినిస్టర్ క్వార్టర్స్ లో గల ఆయన నివాసంలో మంగళ వారం కలిసి తమ సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా నందిపేట్ గౌడ సంఘం భవనానికి రూ. 50లక్షలు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వారు కోరిన విధంగా 50 లక్షల రూపాయలు మంజూరు చేసి గౌడ సంఘం భవన నిర్మాణానికి సహ కరిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై గౌడ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో అభిషేకం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

మంగళవారం జంబీ హనుమాన్ ఆలయ అవరణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి అభిషేకం భజన కార్యక్రమం నరేష్ శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జంబీ ఆలయ కమిటీ ఛైర్మన్ గొర్ల దేవేందర్ అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సారెడ్డి జోన్ డివిజన్ అధ్యక్షులు, సురేష్ ప్రధాన కార్యదర్శి, జనార్దన్ గౌడ్ , శ్రీహరి పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీ రియంబర్స్‌మెంట్‌ను విడుదల చెయ్యాలి



**ఆర్మూర్ ప్రతినిధి, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో పెండింగ్‌లో ఉన్న ఫీ-రియంబర్స్ మెంట్ ను విడుదల చెయ్యాలని ఆర్.డి.వో ఎ.ఓ.లతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ రమావత్ లాలసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీ-రియంబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చేయ్యక పోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఫీ-రియంబర్స్ మెంట్ విడుదల చెయ్యనందున రాని రియంబర్స్మెంట్ మొత్తాన్ని ఫీజులు గా చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోపోవాలని ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థులను వేధిస్తున్న కళాశాలల పై చర్యలు తీసుకోవాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీ రియంబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టివియువి మండల కన్వీనర్ ఆనంద్, కో- కన్వీనర్ మణి కంఠ, సహాయ కార్యదర్శి మదన్, రాహుల్ ,విశాల్, నితిన్ పాల్గొన్నారు.

# పద్మశాలీ సంఘం భవనానికి నిధులు మంజూరు



**నందిపేట్, ప్రభాతవార్త**

నందిపేట్ మండలం మారంపల్లి గ్రామ పద్మశాలి సంఘం భవననిర్మాణానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేయనున్నట్లు పీయూసీ ఛైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి వెల్లడించారు. నందిపేట్ మండ లానికి చెందిన పద్మశాలి సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెం12 , మినిస్టర్ క్వార్టర్స్ లో గల ఆయన నివాసంలో మంగళవారం నాడు మారంపల్లి పద్మశాలీ సంఘం సభ్యులు జీవన్ రెడ్డి ని కలిసి తమ పద్మశాలీ సంఘం భవనానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని అర్థించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అట్టి నిధులను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రక టించారు. తాము కోరగానే నిధులు మంజూరు చేసిన జీవన్ రెడ్డి కి ప్రతి నిధులు, మారంపల్లి పద్మశాలీ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.1000కోట్లతో నగరాభివృద్ధి

- ★ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల ప్రత్యేక దృష్టి
- ★ రైల్వే స్టేషన్ సమీపంలో బస్ స్టాండ్
- ★ అభివృద్ధి కోసమే నా సమావేశాలు
- ★ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా



**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

నిజామాబాద్ నగర అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.1000కోట్ల నిధులు వెచ్చించినట్టు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ... త్వరలో నగరానికి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక, ఐ టి మంత్రి కేటీఆర్ రానున్నట్టు పేర్కొన్నారు. నగరంలో రూ.900 కోట్లతో నిజామాబాద్ అభివృద్ధి పనులు జరుగుతుండగా, సుందరీకరణకు అదనంగా రూ.100 కోట్ల నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటానన్నారు. పాత కలెక్టర్ కార్యాలయంలో కళ భారతి నిర్మాణం చేస్తామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజి ,వీధి లైట్లు, మంచినీటి వసతి కల్పించడం జరిగిందన్నారు. ప్రజల సహకారం తో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల పూర్తి చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఐ టి హబ్, అహ్మది బజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్,మినీ ట్యాంక్ బండ్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. వీటిని అతి త్వరలో ప్రజలకి అందుబాటులో కి తెస్తామని హామీ ఇచ్చారు. దుబ్బా శివారులో 5 ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు.ద్వారక నగర్,అర్సపల్లి,వర్ని రోడ్ ఖిల్లా స్మశాన వాటికల పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రధాన రహదారులు విస్తరణ కోసం 36 విద్యుత్ నియం త్రికలు, 169 విద్యుత్ స్థంభాలు పక్కకి జరిపి, ఒక్క నిర్మాణం కూల్చకుండా విస్తరణ చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ నగర నలు దిక్కుల వెజ్ , నాన్ వెజ్ మార్కెట్ లు నిర్మించాలని ముఖ్య మంత్రి శ కేసీఆర్ ఆదేశించారన్నారు. సిఎం ఆదేశాల మేరకు ఖలీల్ వాడి లోని ఆర్డీవో కార్యాలయం,సౌత్ ఎమ్మార్వో కార్యాలయం, డీ ఈ వో కార్యాలయాల వద్ద ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఆర్మూ ర్ రోడ్డు, వినాయక్ నగర్ ప్రాంతాల్లో మరో రెండు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ల నిర్మాణానికి స్థల పరిశీలనలు జగతున్నాయని చెప్పారు. రజకుల కోసం దోభీ ఘాట్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. ఇప్పటికే రజకులతో సమావేశం నిర్వహించామని, త్వరలోనే ఈ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.నాయి బ్రాహ్మణులకు బాసటగా సెలూన్ల ఆధునీకరణ కోసం ప్రణాళికలు తయారూ చేస్తున్నామన్నారు. తిలక్ గార్డెన్ మరింత ఆహ్లాదంగా తయారు చేసేందుకు హైదరాబాద్ నుండి ప్రత్యేక ఆర్కిటెక్చర్ బృందం ఈ నెల 30న నగరానికి వస్తు ఒదని, వీరి పర్యటన తర్వాత అవసరమైన చర్యలు తీసు కుంటా మన్నారు. బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన జరుగు తుందని, ప్రభుత్వ స్థలాల సర్వే జరుగుతుందన్నారు. నగర రైల్వే స్టేషన్ కి సమీపంలో బస్టాండ్ ఉండాలనే ఉద్దేశం తో స్థలాలను పరిశీలిస్తున్నట్టు వివరించారు.త్వరలోనే స్థలాన్ని గుర్తించి మోడల్ బస్టాండ్ నిర్మిస్తామన్నారు. ప్రతిపక్షాలను తిట్టడానికి తాను సమావేశాలు పెట్టనని, అభివృద్ధి కోసమే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తామని ప్రతిపక్షాలకు చురకలంటించారు. సమావేశంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ మేయర్ ఆకుల సుజాత ,మాజీ రెడ్కో చైర్మన్ అలీం, కార్పొరేటర్లు,పాల్గొన్నారు.

# నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేని కలిసిన నాయకులు

**నందిపేట ప్రభాతవార్త:**

నందిపేట మండలం మాయపూర్ గ్రామానికి చెందిన టీ ఆర్ ఎస్ నాయకుడు మెరుగు సుభాష్ గౌడ్ మంగళవారం హైదరాబాద్ లో అర్మూర్ ఏం ల్ ఏ,పి.యూ.సి చేర్మెన్ నిజామాబాద్ టీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి మాయపూర్ గ్రామం లోని కుల సంఘాల,మహిళ సంఘము నిధులు,సీసీ రోడ్డు,సీసీ డ్రైనేజీలు నిధులు మంజూరు కొరకు విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎం ల్ ఏ జీవన్ రెడ్డి త్వరలోనే అన్ని కుల సంఘాల నిధులు మరియు ఇతర సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తానాని హామీ ఇచ్చారు.

# ఎన్‌సిడి మందుల కిట్ పంపిణీ



**మెండోర, ప్రభాతవార్త**

మెండోర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెండోర వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఆసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్న వారికి (%చీజణ% బిపి షుగర్ ) మందుల కిట్లను ఉప సర్పంచ్ మాచార్ల రాజా రెడ్డి చేతుల మీదుగా %చీజణ% కిట్లను బిపి షుగర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రణవ ,మెండోర ఉప సర్పంచ్ మాచార్ల రాజా రెడ్డి,వార్డు సభ్యులు సామ నర్సయ్య , హెల్త్ సూపర్ వైజర్స్ ,ఆశ వర్కర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

**నందిపేట ప్రభాతవార్త:**



ఉమ్మడి నందిపేట మండలం దత్తాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ అలయనికి తన వంతు సహాయం గా ప్రముఖ సామాజిక సేవకుడు,నందిపేట 3వ వార్డు సభ్యుడు మన్నూర్ భూమేష్ 11000 రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా దత్తాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ,మండలంలో ఎక్కడ ఏ గుడి నిర్మాణం అయిన మరియు ఎవరైనా ఆపదలో ఉన్నరూ అని తెలిసినా వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందించడం అనేది హర్షించదగ్గ విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కొట్టే గంగారాం,గౌనె గంగాధర్, బోజన్న,మూడ్ రవి,శ్రీపతి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపాలిటీలో ముదిరిన రగడ

**బోధన్, నవంబర్29 ప్రభాతవార్త :**





బోధన్ మున్సిపాలిటీ లో రగడ రోజు రోజుకు ముదురుతుంది. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి, కమీషనర్ కమర్ అహ్మద్ లు పరస్పరం ఫిర్యాదు చేసుకునేదాకా దారి తీయడం పట్టణ ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీస్తుంది. తెరాస పార్టీ కి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్, కొందరు కౌన్సిలర్లపై కమీషనర్ కమర్ అహ్మద్ ఏకంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి కి ఫిర్యాదు చేయడం తో వివాదం మరింత ముదిరింది. మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, కౌన్సిలర్లు, అధికారుల సమన్వయంతో పట్టణ అభివృద్ధి జరుగుతుంది. కానీ బోధన్ బల్దియాలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహారం నడుస్తుందని తీవ్రంగా చర్చ నడుస్తుంది. కొత్తగా వచ్చిన కమీషనర్ కమర్ అహ్మద్, చైర్ పర్సన్ పద్మావతి ని సంప్రదించకుండానే తన సొంత ఏజండా తయారు చేయడంతో వివాదం ముదిరి పరస్పర ఫిర్యాదులకు దారి తీసింది. మున్సిపల్ కమీషనర్ వాడే భాష, వ్యవహారశైలి సరిగా లేదని, బల్దియాలో తన పరిధికి మించి వ్యవహరిస్తున్నాడని మున్సిపల్ చైర్ పర్సన్ ఠాణాలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతకు ముందు చైర్ పర్సన్ భర్త కౌన్సిలర్ శరత్ రెడ్డి, మరో కౌన్సిలర్ తనను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని బోధన్ పట్టణ ఠాణా లో కమీషనర్ కమర్ అహ్మద్ ఫిర్యాదు చేయడం జరిగింది. అధికార తెరాస పార్టీ కౌన్సిలర్ల పై ఫిర్యాదు చేయడం వెనుక, బల్దియా వ్యవహారం మొత్తం రాజకీయం కోణాలలో నడుస్తున్నట్లు బహిరంగ చర్చకు దారితీసింది. మొదలైన రగడ ఇంతటితో ఆగుతుందా లేక ముదిరి పాకానకెక్కుతుందో మరి. బోధన్ ఎమ్మెల్యే షకీల్, పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని మున్సిపల్ వివాదాన్ని సద్దుమణిగేలా చేసి, పట్టణ అభివృద్ధికి తోడ్పాటునందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వాడ వాడన బిజెపి పర్యటన

**బాన్సువాడ నవంబర్ 29 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బిజెపి నాయకులు దీనిలో భాగంగా మంగళవారం బాన్సువాడ నియోజకవర్గ పర్యటనలో బాన్సువాడ పట్టణంలోని రాజారాం దుబ్బ బిజెపి బాన్సువాడ ఇంచార్జ్ మల్లాద్రి రెడ్డి పర్యటించడం జరిగింది .రాజారాం దుబ్బలు ప్రజలు వాళ్లు పడుతున్న కష్టాల గురించి బాధల గురించి బిజెపి నాయకుడు మల్లాద్రి రెడ్డికి వివరించడం జరిగింది . కేంద్రంలోని బిజెపి గరీబ్ హటావో అనే పథకంలో భాగంగా ప్రతినెల పంపిణీ చేస్తున్న నిత్యవసర బియ్యం సిలిండర్ నిరుపేదలకు ఉపయోగపడుతుంది ప్రజలు పేర్కొనడం గమనార్హం .ప్రభుత్వం మాకు సరైన డ్రైనేజీలు లేవు రేషన్ కార్డులు లేవు మాకు డబుల్ బెడ్ రూమ్ లు రావట్లేదు మా సమస్యల గురించి పట్టించుకునే నాయకుడు లేరు డ్రైనేజీలు మురికి కాలువ వ్యవస్థ బాగు చేయాలని ఎన్నిసార్లు నాయకులకు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవట్లేదని స్థానికంగా అధికారుల నాయకులు మమ్మల్ని పట్టించుకోని ప్రభుత్వ పథకాలు మాకు అందజేయాలని కోరారు బిజెపి పార్టీ ఇన్చార్జి మల్లాది రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా పరికరాలు, నోట్ బుక్స్ వితరణ





**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

జక్రాన్‌పల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు, నోట్ బుక్స్, పెన్స్ నిజామాబాద్ సీనియర్ సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాలన వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు గడ్డం రాజారెడ్డి, జడ్పిటిసి తనుజ శ్రీనివాస్, సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీ గంగారెడ్డి, మరియా సతీష్, పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు

**రుద్రూర్, ప్రభాతవార్త :-**




మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహిళలపై జరుగు తున్న నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళలపై, విద్యార్థినీలపై నేరాలు, హత్యాచారాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదు ర్కోవాలో వాటిపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో పోలీసు సిబ్బంది మహిళ హెడ్ కానిస్టేబుల్ రాజు బాయి, కానిస్టేబుల్ చిన్నయ్య,హెూంగార్డు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఛైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ

**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

మండలంలోని కొలిప్యాక్ పిఎసిఎస్ నూతన చైర్మన్ నాగుల శ్రీనివాస్ ను ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ ఆయన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుకన్య ప్రసాద్, ఉప సర్పంచ్ జలంధర్, టిఆర్ఎస్ నాయకు లు చిన్నారెడ్డి పాల్గొన్నారు.



# కస్తూర్బా భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**ఇందల్వాయి, ప్రభాతవార్త**



ఇందల్వాయి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణం పనులు వేగవంతం కావాలి తెలంగాణలోని విద్యార్థులకు మంచి విద్య, మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావి తరాలు ఆరోగ్యంగా, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. లిటిఎస్ ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడి అన్నారు.ఇందల్వాయి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము భవనము నిర్మాణం పనుల ప్రోగ్రెస్ ను అధికారులతో కలిసి పరిశీలించిన లిఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారులి అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. నిరుపేద తల్లిదండ్రులకు ఎలాంటి భారం కాకూడదని ఉద్దేశంతో ప్రవేశపెట్టిందే కేజీబీవీ పాఠశాలలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దుల సంక్షేమానికి అధిక ప్రాదాన్యతను ఇస్తున్నది.రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థలకు విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెరిగింది వివరించడం జరిగింది ఆయన అన్నారు. నూతనంగా నిర్మాణం అవుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) భవనమును తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్సీ శ్రీ వీజీ గంగాధర్ గౌడ్ గారు, ఉమ్మడి జిల్లాల %×ణజమీా% చైర్మన్ సాంబరి మోహన్ గారు, స్థానిక ఎంపీపీ రమేష్ నాయక్ గారు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి దాసు గారు, మరియు మండల ముఖ్య నాయకులు సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, విద్యా మండలి ఉన్నత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలుని సస్పెండ్ చేయాలి

**భిక్కనూరు, ప్రభాతవార్త:**



మండలంలోని తిప్పాపూర్ జడ్.పి .హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ శైలజని సస్పెండ్ చేయాలని బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవహేళన చేసి,దళిత విద్యార్థి సంఘ నాయకులను కుల వివక్షతతొ దూషించిన హెడ్మాస్టర్ శైలజపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీడీయస్ఎఫ్ ఉపాధ్యక్షులు నిమ్మ సురేష్ పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల అవగాహన సదస్సు

**మెండోరా ప్రభాత వార్త**



మెండోర: మండలంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని డీపీఎమ్ మారుతి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాబోవు మార్కెటింగ్ సీజన్లకు సంబంధించి బిజినెస్ ప్లాన్లను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం విక్రమ్ రెడ్డి, ఫార్మ్ ఏపిఎం రవి, ఎఫ్ పి ఓ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, ఎఫ్ పి ఓ సీఈఓ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల లీడర్లు , ఎం ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖర్చు చేసిన నిధుల వివరాలు ఇవ్వండి

**భిక్కనూరు, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు వాటి ఖర్చుల వివరాలను ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో అనంతరావుకు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర బిజెపి కమిటీ పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలకు అందించిన నిధులను, ఖర్చు చేసిన నిధులను, నూతనంగా పెన్షన్లకు పెట్టుకున్న దరఖాస్తుదారుల వివరాలను, ఇతర వివరాలను ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, యాదగిరి గౌడ్, చిన్నోళ్ల శంకర్, బసవ రెడ్డి, గెరిగంటి నరసింహులు, రాజశేఖర్ రెడ్డి, తిరుమలేష్, సిద్దు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఆయా మోర్చల అధ్యక్షులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



చైర్పర్సన్, కమిషనర్ ఆదేశానుసారం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా ఈరోజు ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు జీరో వేస్ట్ గురించి వివరించి వారితో జీరో వేస్ట్ ఈవెంట్లో పాల్గొనడం జరిగింది మరియు విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పూర్ణ మౌళి, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, మున్సిపల్ జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ విజయ్ కుమార్, సీనియర్ అకౌంటెంట్ రాందాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని కాచాపూర్‌కి చెందిన మొహ్మద్ గౌస్, ప్యారిబి దంపతులు వృద్ధాప్యంలో ఉండడంతో పాటు గౌస్ కు పక్షపాతం రావడంతో గ్రామ బిజెపి నాయకులు విషయాన్ని తెలుసుకుని, పెరిక సంఘ జిల్లా అధ్యక్షుడు పోతరాజు వెంకటేశ్‌కు వారి ఆర్థిక పరిస్థితిని వివరించగా వెంటనే స్పందించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబ సభ్యులను గ్రామ ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి గ్రామ అధ్యక్షులు అనిల్ కుమార్,మండల ఉపాధ్యక్షులు జోగు శివరాజ్,బూత్ అధ్యక్షులు దుబ్బరాజం,మధుసూధన్ రెడ్డి, తోగరి శివరాజ్ రాజలింగం, నరేందర్ గౌడ్, మాజిత్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా.. వ్యక్తికి గాయాలు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



బిక్కనూర్ మండల కేంద్రం శివారులోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం కారు వెనుక టైరు పగలడంతో రహదారి పక్కన బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్ రాజుకు గాయాలయ్యాయి. రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన రాజు పని నిమిత్తం తన స్నేహితుని కారు తీసుకొని హైదరాబాద్ వెళ్తుండగా స్థానిక టోల్ ప్లాజా సమీపానికి రాగానే వెనుకటైరు పగిలిపోవడంతో కారు రోడ్డు పక్కన బోల్తా పడి నుజ్జునుజ్జయింది. వెంటనే స్థానికులు గమనించి అందులో ఉన్న డ్రైవర్ రాజును సురక్షితంగా బయటకు లాగారు. అనంతరం పోలీసులు రాజును స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**బాన్సువాడ టౌన్ ప్రభాతవార్త**



బాన్సువాడ 13వ వార్డులో మంగళవారం దోమల నివారణకు వార్డ్ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు పొడి చెత్తను తడిచెత్తలను వేరువేరుగా కాలనీలో వచ్చే మున్సిపల్ వాహనాలలో వేయాలని ఆయన కోరారు .దీంతో కాలనీవాసులు ప్రతిరోజు దోమల బెడద విపరీతంగా ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని వార్డ్ కౌన్సిలర్ దోమల నివారణ చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని వారు ప్రభాతవార్తతో తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త**



18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలో బిజెపి నాయకులు టీములుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ధారించే యువత అర్హులైన వారు కచ్చితంగా ఓటు హక్కును నమోదు చేసుకునేలా పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ యూత్ నాయకుడు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం

**చందూర్ ప్రభాతవార్త:**



చందూర్ మండల కేంద్రంలోని మొదటి వార్డులో డ్రైనేజీ పనులను మంగళవారం సర్పంచ్ కర్లం సాయరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్లం సాయరెడ్డి మాట్లాడుతూ 30 లక్షలతో ప్రతి వార్డులో డ్రైనేజిలను నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మొస్రా పోశెట్టి, బొట్టే శంకర్, కాశీరాం, సాయిలు, గంగారాం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియమకాలను వెంటనే చేపట్టాలి

**నస్రుల్లాబాద్ నవంబర్ 29 (ప్రభాత వార్త)**

నస్రుల్లాబాద్ మండలంలో మంగళవారం రోజున మండల తాసిల్దార్ కు, మండల బీజేవైఎం మండల అధ్యక్షులు, గంపల సాయికుమార్ , ఆధ్వర్యంలో,వినతి పత్రం అందజేశారు రాష్ట్రంలో ఉద్యోగ నియమకాలు నిరుద్యోగ వృత్తిని వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియమకాలు జరగలేదు అని ఉద్యోగ నియమకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని జారీ చేసిన నోటిఫికేషన్లు నియమకాలను వెంటనే అమలు పరచాలని, రాష్ట్ర ప్రభుత్వం కీ డిమాండ్ చేశారు,ఉద్యోగ నియమకాలను వెంటనే స్పందించి ఉద్యోగ నియమకాలను చేపట్టాలని బి జె వై ఎం యువ మోర్చా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ,మల్లెల శ్రీకాంత్, మహేష్, సాయిలు, బండపల్లి శ్రీను పాల్గొన్నారు



## పిడిఎస్‌యు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**




పిడిఎస్‌యు 22 వ జిల్లా మహా సభ ఆర్మూర్‌లో మెరు సంఘం లో సోమవారం జరిగిన మహా సభలో నూతన కార్య వర్గం ఎన్నుకున్నారు ఈ మహా సభలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాకార్యదర్శి బి రాము నూతన కార్య వర్గం తో ప్రమాణ స్వీకారం చేసిశారు మహా సభలో ఎన్నుకున్న కార్యవర్గం కొన్ని తీర్మానాలు ప్రవేశ పెట్టారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ ప్రాంతంలో మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాలిటక్నిక్ కళాశాలను ఇంజరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలి. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఖాళీ ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులను భర్తీ చేయాలి. ఆర్మూర్ ప్రాంతంలో ఎస్టి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ వెంటనే విడుదల చేయాలి. కార్య వర్గం జిల్లా అధ్యక్షుడు . యం నరేందర్ ఉపాధ్యక్షులు అంశుర్, అనిల్, మౌనిక ప్రధాన కార్యదర్శిగా గణేష్ సహాయ కార్యదర్శులుగా దుర్గా ప్రసాద్, చందు అజయ్ కోశాధికారి నిఖిల్ లతో పాటు 21మంది తో కార్యవర్గం ఎన్నుకున్నారు .

## గల్ఫ్ బాధితున్ని ఆదుకున్న కోటపాటి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



బాల్కొండ వాసి తెడ్డు ముత్తెన్న రెండు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం కాంబోడియా దేశం కు వెళ్లి అక్కడ సరైన వీసా లేకపోవడం వలన అక్రమ వీసాగా ఉండి కూలి పనులు చేసుకుంటూ, అనారోగ్యం పాలై ఇంటికి రావాలంటే వీసా దొరకక ఇండియాకు వచ్చే పరిస్థితి లేక ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడును కలిసి మొర పెటుకోగా కోటపాటి ఢిల్లీ స్థాయిలో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి విమురళీధర్ దృష్టికి తీసుకువచ్చి కాంబోడియా ప్రభుత్వంతో చర్యలు జరిపి ముత్తెన్నాను విడిపించుకొని క్షేమంగా రప్పించారు. మంగళవారం నాడు ముత్తన్న కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కోటపాటిని కలిసి ధన్యవాదాలు తెలిపి కాంబోడియాకు వెళ్లడం వలన సంపాదించినవి ఏమి లేకపోగా ఐదు లక్షలకు పైగా అప్పు చేయాల్సి వచ్చింది, కాబట్టి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా అభ్యర్థించాడు. కోటపాటి మాట్లాడుతూ త్వరలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని కలిసి సహాయం చేయాల్సిందిగా కోరుతానని హామీ ఇచ్చారు. ముత్తెన్న లాంటి అనేకమంది తెలిసో తెలియకనో గల్ఫ్ బాట పట్టి నష్టపోతున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇతర పథకాల ద్వారా ఆదుకోవాల్సిందిగా కోరారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బాల్కొండ, నవంబర్ 29, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చారిత్రాత్మక ప్రగతిని సంతరించుకుంటోందని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర చరిత్రలోనే ఇదివరకెన్నడూ జరగలేదని అన్నారు. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జలాల్పూర్ నుండి నాగపూర్ ఎక్స్ రోడ్ వరకు రూ. 60 లక్షలతో బీ.టి రోడ్ పునరుద్ధరణ పను లకు, నూతనంగా మంజూరైన ఎస్.సి కమ్యూనిటీ హాల్స్ అద నపు గదులనిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా, భీంగల్ - గోన్ గొప్పుల రహదారి బోగరపు వాగుపై రూ. 2.60 కోట్లతో నూతనంగా నిర్మించిన హైలెవల్ బ్రిడ్జ్ ప్రారం భించారు. భీంగల్ - బెజ్జోరా రహదారి జక్కలత్ ఒర్రెపై రూ. 2.35 కోట్లతో నూతనంగా నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన చేశారు. భీంగల్ - కమ్మర్పల్లి రహదారి పై మెండోరా వద్ద రూ. 1.66 కోట్లతో నూతనంగా నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ప్రతీచోట ప్రజలు డప్పు వాయి ద్యాలు, బోనాలు, మంగళహారతులతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, పల్లెల ప్రగతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొన సాగిస్తోందని తెలిపారు. ఇంకనూ చేపట్టాల్సిన పనులు మిగిలి ఉన్నందున వాటి నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామంలో నిరంతరంగా అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని అన్నారు. వానాకాలంలో కురిసిన ఏకధాటి వర్షాల వల్ల లోలెవల్ కాజ్ వేలు దెబ్బతిని రవాణా పరంగా ఇబ్బందులు ఏర్పడిన విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో భీంగల్ మండలానికి మూడు హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేశారని తెలిపారు. వీటిలో ఇప్పటికే గోన్ గొప్పుల, మెండోరా వద్ద రెండు వంతెనలు పూర్త య్యాయని, బెజ్జోరా వద్ద 2.35 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే మూడు మాసాల్లో పనులు పూర్తి చేయిస్తామని మంత్రి తెలిపారు. ప్రజలు వాస్త వాలను గమనించాలని, ప్రభుత్వ అభివృద్ధిపై ఆలోచనలు చేయాలని కోరారు. అభివృద్ధికి సరిసమానంగా సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలో 200 రూపాయలకే పరిమితమైన ఆసరా పెన్షన్లను రెండు వేల రూపాయలకు పెంచామని, దివ్యంగులకు మూడు వేల పెన్షన్ ను నెలనెలా అందిస్తున్నామని గుర్తు చేశారు. కళ్యా ణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక తోడ్పా టును సమకూరుస్తున్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులతో గ్రామగ్రామాన ఆయా కులాల వారికి సంఘ భవనాలు నిర్మింపజేస్తున్నామని మంత్రి తెలిపారు. అనుకోని రీతిలో ఆపదలు, అనారోగ్యాల బారిన పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విరివిగా ఆర్థిక సహాయం ఇప్పిస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న తమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్మూర్ ఆర్డీఓ శ్రీనివాస్, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మొయిజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెయూ వీసీని అడ్డుకున్న ఎబివిపి నాయకులు

**డిచ్‌పల్లి ప్రభాతవార్త 29నవంబర్**




ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ %ూదీవూ% అధ్యక్షులు బచ్చనబోయిన శివ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల దగ్గర నుండి పరీక్ష ఫీజుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డిగ్రీ కళాశాలల చట్ట పరమైనా చర్యలు తీసుకోవాలని అదే విధంగా అధిక ఫీజులు తీసుకోవడం వల్ల విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయానికి గురై చదవలేక పోతున్నారని యూనివర్సిటీ నిబంధనలను తుంగలో తొక్కి ఏ మాత్రము విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించకుండా వాళ్ల ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ వీసి అడ్డుకోని నిలదీయడం జరిగింది మరి అలాగే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో %ూదీవూ% ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.వెంటనే వీసీ స్పందించి రిజిస్టార్‌ను వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ మనోజ్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ ఉపాధ్యక్షులు సాయికుమార్ ఇందూర్ జిల్లా %ాఖీణ% కన్వీనర్ ప్రమోద్ యూనివర్సిటీ నాయకులు సాయి పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

**గాంధారి, ప్రభాతవార్త**

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్.పి.హెచ్.ఎస్ గాంధారి పాఠశాల ద్వితీయ బహుమతిని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో అభినందన సభను ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ మమ్మాయి సంజీవ్ యాదవ్ , జెడ్పిటిసి శంకర్ నాయక్, %ూజూ% చైర్మన్ శ్రీ సాయికుమార్ , మరియు ఎస్ఎంసి చైర్మన్ కమ్మరి స్వామి గ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది .విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో చేసినటువంటి వివరణను అతిథుల ముందు వివరించడం జరిగింది. అతిథులందరూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులను అభినందిస్తూ వారు నేర్చుకున్నటువంటి విజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. విద్యార్థులను జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్.పి.హెచ్.ఎస్ గాంధారి పాఠశాల ద్వితీయ బహుమతిని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో అభినందన సభను ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ మమ్మాయి సంజీవ్ యాదవ్ , జెడ్పిటిసి శంకర్ నాయక్ , %ూజూ% చైర్మన్ శ్రీ సాయికుమార్ , మరియు ఎస్ఎంసి చైర్మన్ శ్రీ కమ్మరి స్వామి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో చేసినటువంటి వివరణను అతిథుల ముందు వివరించడం జరిగింది. అతిథులందరూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులను అభినందిస్తూ వారు, నేర్చుకున్నటువంటి విజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులందరినీ వారు అభినందించడం జరిగింది. అదే విధంగా జిల్లాస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.



## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి




**బిచ్కుంద, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్యానెల్ స్పీకర్ శ్రీ హనుమంత్ షిండే గారు ఆస్పత్రిలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కొరకు పలు సూచనలు చేశారు అదేవిధంగా డాక్టర్ల కొరత ఉన్నందున డాక్టర్ల నియామకం మరియు డయాలసిస్ సెంటర్ లో మెరుగైన చికిత్స ఇవ్వాలని అదేవిధంగా బిచ్కుందలో శవ పరీక్ష కొరకు నూతన గదిని నిర్మించాలని ఆసుపత్రిలో ఓల్టేజ్ ప్రాబ్లం లేకుండా నూతన ట్రాన్స్ఫార్మర్ బిగించాలని మరియు అత్యవసరం కొరకు జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసుకోవాలనివారు సూచించారు ఎంపీపీ అశోక్ పటేల్ మార్కెట మాజీ చైర్మన్ ఎన్ రాజు శ్రీహరి మండల తెరాస అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్ నాయకులు రామ్ చందర్ మరియు లంబాడి మాణిక్ ధర్పల్లి అశోక్ ఎంపీటీసీ సభ్యులు శాంతాబాయి మరియు ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణ అభివృద్ధిపై తెరాస కౌన్సిలర్ల సమావేశం



**బోధన్, నవంబర్29 ప్రభాతవార్త :**

బోధన్ తెరాస పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ తెరాస కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అందరు కలసి పట్టణ అభివృది పై చర్చించడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏతేషాం సోహైల్ లతో కలిసి బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవిత లను కలసి బోధన్ పట్టణ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకారాన్ని, కోరాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సమావేశానికి సహకరించిన కౌన్సిలర్లకు రవీందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం, స్పీకర్ చిత్రపటాలకు పాలాభిషేకం



**బాన్సువాడ టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త**

కెసిఆర్ సభాపతి చిత్రపటాలకు మంగళవారం బాన్సువాడ డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ వాళ్ళ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ సిఎస్‌టి బకాయిలు 1500 %ఎతీశీతీవం% పూర్తిగా రద్దు చేసినందుకు తెలంగాణ రాష్ట్రపిత ముఖ్యమంత్రి కేసీఆర్ కి బాన్సువాడ డివిజన్ కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ సీఎ%శీ% కేసీఆర్ చిత్రపటానికి స్పీకర్ చిత్రపటానికి పాలాభిషేకం బాన్సువాడ అంబె డ్కర్ చౌరస్తాలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు నాగులగామ వెంకన్న గుప్త,డివిజన్ అధ్యక్షులు సంతోష్ గుప్త ,ర్యాల కృష్ణారెడ్డి,జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజి రెడ్డి డివిజన్ రైసుమిల్లర్లు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన




**బోధన్, నవంబర్29 ప్రభాతవార్త :**

బోధన్ మండలం బండార్ పల్లి గ్రామంలో బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమీషనరేట్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీ కెమెరా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది తో సమానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరా ల ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ శరత్, తెరాస మండల అధ్యక్షుడు నర్సన్న, సాయిలు, రూరల్ ఎస్ఐ సందీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలకు టెలివిజన్ వితరణ

**గాంధారి, ప్రభాతవార్త**

సౌత్ ఇండియన్ రైల్వే బోర్డు మేంబర్ మూస్యాల రమేష్ , కేజీబీవీ గాంధారి పాఠశాలకు టెలివిజన్ మరియు పిల్లలకు %ఝఎశీబతీ% ఎనర్జీ డ్రింక్ మరియు విద్యార్థినులు అందరికి షాంపూ బాటిల్ లు అందజేయడం జరిగింది. ఇట్టి సమావేశం ను ఉద్దేశించి పి ఆర్ టి యు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ ధనం కన్నా దానం చేసే మనసు ఉండడం గొప్ప విషయం అని, పేద విద్యార్థులకు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టడం సంతోషాన్నిస్తు0ద న్నారు. ఇట్టి కార్యక్రమం లో జి సి డి ఓ , మరియు, పి ఆర్ టి యు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, పుల్గం దామోదర్ రెడ్డి , గాంధారి మండల విద్యాధికారి సేవుల, వీఆర్వోసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు బార్మవత్ ప్రకాష్, మరియు ప్రధాన కార్యదర్శి దండెబోయిన గంగాధర్, కేజీబీవీ ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు బాధ్యులు శ్రీకాంత్, రమేష్, సాయన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థినిలను చితకబాదిన ఉపాధ్యాయురాలు





**జుక్కల్, ప్రభాతవార్త**

విద్య సంస్థలలో విద్యార్థులకు పాఠ్య పుస్తక జ్ఞానము అందించి బావి పౌరులుగా చిర్చిదిద్దాలసిన ఉపాధ్యాయురాలు గాడి తప్పి విచక్షణ రహితంగా విద్యార్థినియులకు కొట్టడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కలశాల కలదు . మంగళ వారం రోజున మెనూర్ మోడల్ పాఠశాలలో ఒక ఉపాధ్యా యురాలు విచక్షణంగా, కోపంతో సుమారు 18 మంది విద్యార్థి నియులకు క్లాస్ రూమ్ లో నిల బెట్టి వారికి కర్ర తో కొట్టడం తో విద్యార్థి నియులు లబోదిబో మన్నారు. సామాజిక మాధ్యమం లో ఉపాధ్యాయురాలు విద్యార్థినియులకు చితకబాదుతున్న వీడియో క్లిప్ లు బయటకు వాట్సాప్ , సామాజిక మాధ్యమం లో , సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం తో చూసిన వారు విద్య నేర్పించి మంచి మార్గం దారి చూపెట్టే ఉపాధ్యా యులు ఆడ పిల్లలకు ఇలా క్లాస్ రూములలో కొట్టడం చూసి అవాక్క య్యారు . విద్యార్థినియులకు కొట్టిన ఉపాధ్యాయురాలు పై తక్షణమే జిల్లా అధికారులు చర్యలు తీస్కొని సస్పెండ్ చేయాలని పలువురు చర్చించు కుంటున్నారు. మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ మోడల్ పాఠశాల మరియు కాలేజి పై జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ విదులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు , పాఠశాల ప్రిన్సిపాల్ యొక్క అడ్మిస్ట్రేషన్ లేకపోవడంతో ఆంగ్ల మాధ్యమంలో విద్య నేర్చుకుంటున్న విద్యార్థులకు విద్య అందక వేరే పాఠశాలలకు టీ.సి. లు తీస్కొని వెళ్లిపోవడం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు . ఇక్కడ విదులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ పై పలు మార్లు స్థానికులు ఫిర్యాదులు చేసిన జిల్లా అధికారుల నిర్లక్ష్యం మూలంగా చర్యలు తీస్కొకోపోవడం మూలంగా మెనూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల పరిస్థితి దయనీయంగా మారడం జరిగిందని స్థానికులు తెలపడం జరుగు తుంది. విద్యార్థినియుల పట్ల ఒక ఉపాధ్యాయురాలు క్లాసులో విద్యార్థుల ముందర విద్యార్థినియులకు కర్రలతో ఇష్టం వచ్చినట్టు ఎక్కడ అంటే అక్కడ కర్రతో కొట్టడం తో విద్యార్థినియులు ఏడవడం తో పాటు మానసిక్తకు గురికావడం స్పష్టంగా ఏర్పడుతుంది . విద్యార్థినియులకు ఉపాద్యాయురాలు క్లాస్ రూములో కొట్టడం తో వాట్సాప్ ద్వారా వైరల్ అవుతున్న వీడియోలను చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందటం జరుగుతుంది. పేరుకే మోడల్ పాఠశాల అని పలువురు తల్లిదండ్రులు తెలపడం జరుగుతుంది . విద్యార్థులకు , విద్యార్థినియులకు మంచి విద్య అందించి వారి యొక్క భవిష్యత్తు జీవితాలను విద్య ద్వారా తీర్చిదిద్దాలసిన ఉపాధ్యాయులకు చెప్పె వారు లేకపోవడం జిల్లా మండల అదికారుల పర్యవేక్షణ మూలంగా మోడల్ పాఠశాల విద్యార్థుల యొక్క భవిష్యత్తు నెలపాలు కావడం జరుగుతుంది . తక్షణమే ఇక్కడ ప్రిన్సిపాల్ గా విదులు నిర్వహిస్తున్న వారికి స్థానాచాలనం చేసి మరో ప్రిన్సిపాల్ ను ఇక్కడ నియమించాలని మండల వాసులు కోరడం జరుగుతుంది . ప్రత్యేకంగా జిల్లా విద్య అధికారి నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర సరిహద్దు లో ఉన్నటువంటి విద్య వ్యవస్థలు కుంటుపడుతున్న దృశ్యాలు స్పష్టంగా ఏర్పడటం జరుగుతుందని మండల వాసులు చర్చించుకుంటున్నారు.

# రైతు దీక్షను విజయవంతం చేయాలి

**గాంధారి, ప్రభాతవార్త**

వద్దేపల్లి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ రైతు దిక్షను విజయవంతం చేయాలి. ఈరోజు స్థానిక గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వద్దేపల్లి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రేపు,ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు నియోజకవర్గంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని పెద్ద ఎత్తున రైతు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి అదే విధంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల యొక్క పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించి, అదేవిధంగా పార్ట్ బి లోని భూములకు సంబంధించిన రైతులకు శాశ్వత పట్టాలను ఇవ్వాలని ధరణి పోర్టల్ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రేపు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండల ముఖ్య నాయకులు,



సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ,అనుబంధ సంస్థల అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఎంపిటిసి కామెల్లి, బాలరాజ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మోహన్ నాయక్, సీనియర్ నాయకులు మదర్ లైన్ రమేష్, వెంకట్ రాం రెడ్డి, వెంకట్ రెడ్డి,మిట్ట నాయక్ సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెరాస అవినీతిని అంతం పట్టించేది బిజెపి ప్రభుత్వమే





**బాల్కొండ నవంబర్ 29 ప్రభాతవార్త :**

భీంగల్ మండల కేంద్రంలో నిర్వహించినటువంటి జనంతోనే మనం మహా పాదయాత్ర ముగింపు సభలో ప్రజల ఉద్దేశించి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ 15 రోజుల నుండి దాదాపు 250 కిలోమీటర్ల పైన తనతోపాటు కలిసి పాదయాత్ర చేసినటువంటి కార్యకర్తలకు నాయకులకు అదే విధంగా ప్రతి గ్రామంలో సాదరంగా స్వాగతం పలికి ఈ పాదయాత్రను విజయవంతం చేసిన గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ప్రధానంగా భీంగల్ మండల కేంద్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని అదేవిధంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి గారు నియోజకవర్గంలో భారీ అవినీతికి పాల్పడ్డారని రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు తెలియజేశారు. ఈ జనంతోనే మనం మహా పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలో అనేక రకాల సమస్యలు తెలుసుకున్నానని ఎంతరో అర్హులకు పెన్షన్లు రావడం లేదని గ్రామాలకు సరైనటువంటి రోడ్డు మార్గాలు లేవని కొన్ని గ్రామాలకు అయితే కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని తెలియజేశారు. అదేవిధంగా కొన్నిచోట్ల నాసిరకం రోడ్లతో రోడ్లు వేసిన మూడు నాలుగు నెలల్లోనే రోడ్లు పాడైపోయి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని ఇక కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించినటువంటి స్మశాన వాటికలు కాలువలు అన్ని నాశరకం పనులతో చేయడం ద్వారా నాణ్యత లేకుండా తొందరగా పాడై ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ ధర్మపురి అరవిండ్ మాట్లాడుతూ అవినీతికి కేంద్ర బిందువుగా మారారని తెరాస ప్రభుత్వం ఈ అవినీతి రాజకీయ నాయకులకు అడ్డాగా మారిందని మండిపడ్డారు. పసుపు రైతులు భారీ వర్షాలతో నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం లేదని అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ యోజన పథకం కింద రైతులకు అందాల్సిన పరిహారాన్ని రాకుండా అడ్డుకుంటుందని మండిపడ్డారు. ఇక దేశంలో మొత్తం మూడు కోట్ల 30 లక్షల ఇండ్లు భారతీయ జనతా పార్టీ కట్టించిందని అదే మన రాష్ట్రంలో కేసీఆర్ గారి చదవలేక 300 లో కూడా పూర్తి కాలేదని స్పష్టం చేశారు. మంత్రి కనసన్నల్లో గంజాయితోందా జరగడం సిగ్గుచేటుని ఎందరో యువతను గంజాయి మత్తు పాలు చేసి వారి కుటుంబాలతో ఆడుకోవడం హేమమైన చర్యని మండిపడ్డారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండల కేంద్రంలో నిర్వహించినటువంటి జనంతోనే మనం మహా పాదయాత్ర ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారు మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ గారు నిజామాబాద్? ఫ్లోర్ లీడర్ శ్రవంతి రెడ్డి గారు కోరుట్ల నియోజకవర్గ నాయకులు జె.ఎన్.వెంకట్ గారు సునీత వెంకట్ గారు బోధన్ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్ గారు నిజామాబాద్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి నరసింహారెడ్డి గారు నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గారు నిజామాబాద్? జిల్లా నాయకులు బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్ గారు బాల్కొండ నియోజకవర్గ మండల కన్వీనర్లు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజాప్రతినిధులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## గామదేవతలను ప్రతిష్టించిన ఎనబుర గ్రామస్తులు

**మద్నూర్, ప్రభాతవార్త**

మద్నూర్ మండలంలోని ఎనబుర గ్రామస్తులు తమ గ్రామ దేవతలైన పోచమ్మ, లక్ష్మమ్మ, ఉరడమ్మా దేవతల గుడులను నిర్మించి అలాగే కొత్త విగ్రహాలను తెచ్చి గ్రామ ప్రజలు అందరూ కలిసి తమ సొంత ఖర్చులతో విగ్రహం ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు ఎంతో ఘనంగా జరిగాయి. మొదటిరోజు పందిరి వేయుట, పూజలు, హోమం వంటి కార్యక్రమాలు జరిగాయి. రెండవ రోజు అభిషేకం, విగ్రహ ప్రతిష్టాపన, బోనాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామ వీధుల గుండా భక్తులు, పెద్ద ఎత్తునమహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు, యువకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఐక్యమత్యమే మహాబలం అన్న పదానికి అనుగుణంగా ఊరి ప్రజలందరూ ఒకే మాటపై కలిసి కట్టుగా మొదట అనుకున్న మూడు నెలల కాలంలోనే గుడిలను నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన ఎంతో ఘనంగా నిర్వహించామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ 108 మల్లికార్జున స్వామి ఖతగావ్ మటసంస్థాన్ గారి ఆధ్వర్యంలో ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. అన్ని తానై ముందుండి నడిపించిన స్వామి గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పిల్లలు, వృద్దులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున భక్తులు మరియు గ్రామ ప్రజలు అందరు కలిసి సంతోషంగా భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించిన బోధన్ ఆర్డీవో



**బోధన్, నవంబర్29 ప్రభాతవార్త :**

బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూమ్ గృహాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాన్ని మంగళవారం బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ ఎరాజ్ పల్లి గ్రామస్థుడు, డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి ముందు చూపుతో మూడెకరాల భూమిని సేకరించి పెట్టి నిరుపేదలకు డబుల్ బెడ్రూం లు అందించే విధంగా కృషి చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ కు గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, పోతన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో వెల్కమ్ ఫ్రెషర్స్ పారీ




**బాల్కొండ నవంబర్ 29 ప్రభాతవార్త :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెల్కమ్ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అరుగుల చిన్నయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకుని కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన పాటలు ఉపన్యాసాలు డ్యాన్సులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు స్వాధీనం



**నిజాంసాగర్, ప్రభాతవార్త**

నిజాంసాగర్ మండలం సింగీతం గ్రామంలో 2 నాటు తుపాకులు,కొన్ని గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న బాన్సువాడ అబ్కారీ అధికారులు..సింగీతం గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేయగా గ్రామంలో నివసిస్తున్న ఒక వ్యక్తిని పట్టుకొన్నారు. అందులోనే నాటు తుపాకులు కూడా దొరికాయి.

## సపాయి కార్మికులకు దుపట్ల పంపిణీ

**చందూర్ ప్రభాతవార్త:**

చందూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపాయి కార్మికులకు దుపట్లను సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్లం సాయరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చందూర్ ,వర్ని స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలకు అండగా నిలబడాలని కోరారు సహకరించిన దాతలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబ్బారావు, ఠాకూర్, భారత్ గ్యాస్ నర్సయ్య, విట్టాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలంలో ఓటరు నమోదు కార్యక్రమంపై స్పెషల్ క్యాం పెనింగ్ డే సందర్భంగా గాంధారి మండలంలోని మాధవపల్లి ,గాంధారి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగినది. ఓటర్ నమో దుపై సంబంధిత అధికారులకు, ఓటర్ నమోదు కార్యక్రమం పై ఇంటింటి సర్వే చేస్తూ ఓటర్ నమోదు కార్యక్రమం లో చేయాల్సిన కార్యక్రమాలను సూచన చేయడం జరిగినది. ముఖ్యంగా నూతన ఓటర్లను నమోదు అయ్యేటట్టుగా సూచనలు చేయడం జరిగినది. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీను,వారి వెంబడ తహసిల్దార్ఎన్.గోవర్ధన్ ,డిప్యూటీ తాసిల్దార్ రవీందర్, అర్ ఐ, గాంధారి ఎంపిటిసి శ్రీను, కో ఆప్షన్ నెంబర్ ముస్తఫా, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ బిఎల్వోలు ,పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ప్రభాతవార్త, జక్రాన్పల్లి:**

జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన గడ్డం విజయకు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహా నిధి నుండి మంజూరైన రూ, 1,25,000 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ వీజీ గౌడ్ హైదరాబాద్ లో ఆయన నివాసంలో బాధిత కుటంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు ఎమ్మెల్సీ విజి గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, రఘు రెడ్డి పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మహా పాడిపూజ

**బాల్కొండ నవంబర్ 28 (ప్రభాతవార్త)**

జిల్లా బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో ఎల్లన్న గారి దేవేందర్ నివాసంలో మహా పడిపూజా ఘనంగా నిర్వహించడం జరిగింది అయ్యప్ప స్వాములు స్వామివారిని భక్తిశ్రద్ధలతో కులుస్తూ మంగళహారతులు ఇస్తూ స్వామివారికి నెయ్యితో దీపారాధన చేయడం జరిగింది అలాగే ఆర్కెస్ట్రా ద్వారా స్వాములు అందరూ భజన పాటలు పాడుతూ భక్తి పరవశ్యంలో మునిగిపోయారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు భక్తులందరూ పాల్గొని మహా బడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరము తీర్థ ప్రసాదాలు నైవేద్యాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వన్నెల్ బి గ్రామ అయ్యప్ప స్వాములు నాగులపల్లి సంజీవ్. వై దేవేందర్ . జీ సంతోష్. జి దేవేందర్. చుట్టుపక్క గ్రామాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యం



**బోధన్, నవంబర్29 ప్రభాతవార్త :**

ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి పేర్కొన్నారు. మంగళవారం బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటి వద్దకే మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న హై బిపి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంపీపీ బుద్దె సావిత్రి, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి చేతుల మీదుగా కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, మాజీ రైతు బంధు మండల కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్ లు మాట్లాడుతూ ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు వ్యాధిగ్రస్థుల ఇంటికి వచ్చి, ఒక నెల సరిపడా బీపీ, మధుమేహం మందుల కిట్లను అందజేస్తారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సకల సౌకర్యాలను కల్పిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు, పల్లె దవాఖాన, బస్తీ దవాఖాన లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండలం తెరాస పార్టీ అధ్యక్షుడు నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షకీల్, సర్పంచ్లు బుయ్యన్ చంద్రకళ, ఆమిర్, నాగయ్య, కోర్వ గంగాధర్, లక్ష్మి, గంగాధర్ ఎంపీటీసీ లు సవిత, ప్రభాకర్, వైద్యాధికారి సందీప్, గ్రామ పెద్దలు శివకాంత్ పటేల్, నాయకులు మజర్ అలీ, సూపర్ వైజర్ ఇందిర, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు అవగాహన

**ప్రభాతవార్త ఇందల్వాయి**

మండలంలోని బస్టాండ్ గల ప్రాంతంలో ప్రయాణికులకు అవగాహన కల్పించిన ఆర్టీసీ కళాబృందం బస్సు ప్రయాణం సురక్షితం ఆటో ప్రయాణం ప్రమాదకరమని ప్రజా రవాణా చైతన్య రథం పై వచ్చి దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్లుగా సురక్షిత సేవలో అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న టిఎస్ ఆర్టిసి ఎండి సర్జనార్ మరియు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ప్రజల్లో అవగాహన కల్పించిన అనంతరం ఎస్ఎం శివ రాజవ్వ మాట్లాడుతూ కళాబృందం ప్రజల్లో ఆర్టీసీ సేవలు విలువైనయని మన ఎండి సర్జిన ఆర్ గారి మరియు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ప్రజలను చైతన్యవంతులుగా చేసిన కళాబృందం వారికి మా ఆర్టీసీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ ఎస్ఎం శివరాజవ ఏఎస్ఐ బాలరాజ్ సిఎస్ యాదగిరి ఇందల్వాయి బస్టాండ్ కంట్రోలర్ దేవదాస్ ఆధ్వర్యంలో ప్రజా రవాణా చైతన్య రథం జననాట్యమండలి ఆధ్వర్యంలో కళాబృందం నిర్వహించడమైనది.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జోతిరావు పూలే వర్ధంతి

**బాన్సువాడ టౌన్ ప్రభాతవార్త**

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 152 వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. బాన్సువాడ బీసీ ఆఫీస్లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అతను అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్.. డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్. శైలేష్ అనిల్. మంజూరు. సాయి పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృంద సభ్యులు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి, బిక్కనూర్ గ్రామాలలో కేంద్ర జనశక్తి అభియాన్ బృంద సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం శివారులోని సిద్ధి రామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న ప్రసిద్ధ పురాతన కోనేరును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కట్టడాలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు రజ్వి, సి బి సింగ్, అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎంపీడీవో అనంతరావు, పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఉప సర్పంచ్ బోడ నరేష్, కేంద్ర సంఘ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యక్రమాలు

**బాన్సువాడ రురల్. ప్రభాతవార్త**

బాగడ గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యక్రమాల్లో సోమవారం మాలాద్రి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం బిజెపి రాష్ట్ర అధిష్ఠానం సూచన మేరకు బాన్సువాడ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ మల్లాద్రి రెడ్డి హనుమాజీపేట్ గ్రామం పర్యటించడం జరిగింది ..బిజెపి పార్టీలో కొంతమంది కార్యకర్తలు స్థానిక లో ఉన్న ప్రజల బాధలు కష్టాల గురించి ప్రజలు వివరిస్తే తెలుసుకోవడం జరిగింది .నిజమైన పేదలకు న్యాయం జరగట్లేదని అర్హులకు ప్రభుత్వ పథకాలు అందట్లేదని నిజమైన పేదలకు న్యాయం జరగట్లేదని నేరుగా ప్రజల్ని కలుసుకొని తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు అన్ని బిజెపి పార్టీ మండలాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**బిక్కనూరు, ప్రభాతవార్త**

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన తొగరి నర్సింలు ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 32 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, నాయకులు జీవన్ రెడ్డి, దేవయ్య, మురళి, బైండ్ల భూపతి, ఆకుతోట రాములు, మోతే మల్లారెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.